


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

సోమవారం 15 సెప్టెంబరు 2025 పేజీలు 8




## అంకితభావంతో పని చేస్తా

**ప్రకాశం పంతులు జన్మస్థలమైన జిల్లాకు రావడం నా అదృష్టం**

**శాంతి భద్రతల పరిరక్షణే నా లక్ష్యం**

**నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి**

**మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక నిఘా చర్యలు**

**ప్రకాశం జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్‌రాజు బాధ్యతలు**

వివరాలు 8 లో

# మీ సహకారంతోనే మెరుగైన ఫలితాలు

**బదిలీపై వెళుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఘన వీడ్కోలు**

**14 నెలలకు పైగా ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు**

**ఘనంగా సన్మానించిన అధికారులు, ఉద్యోగ, దళిత సంఘాలు**



**ఒంగోలు, మేజర్‌న్యూస్** :ప్రకాశం జిల్లాలో కలెక్టర్‌గా పని చేసి గుంటూరు జిల్లా కలెక్టరుగా బదిలీపై వెళుతున్న ఏ.తమీమ్ అన్సారియాకు జిల్లా అధికార యంత్రాంగం ఘన వీడ్కోలు పలికింది. ఆదివారం ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను, తమకు దిశానిర్దేశం చేసిన సంగతులను ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వెల్లడించారు. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అన్ని శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశానని అన్నారు. గత ఏడాది జూన్ 27న ప్రకాశం జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన తాను, విస్తృతంగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయడం ద్వారా జిల్లాలోని పరిస్థితిపై స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రకాశం జిల్లాలో స్వచ్ఛంద సంస్థలతో పాటు వివిధ వర్గాలను భాగస్వాములను చేయటం ద్వారా బాల్య వివాహాలు, వెట్టి చాకిరీని నిర్మూలిం చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నీటి సంరక్షణ చర్యలలో భాగంగా డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు ప్రకాశం జిల్లాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం కంటే కూడా ఉద్యోగులకు ఆయా విషయా లలో అవసరమైన అవగాహన కలి గించి దిశా నిర్దేశం చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలనేది తన ఆలోచన విధానమని ఆమె చెప్పారు. జిల్లాలో 14 నెలలకుపైగా కలెక్టరుగా పని చేసిన కాలంలో ఇదే విధానాన్ని తాను అనుసరించానని తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి చేపట్టిన అధికారిక, అనధికారిక పర్యటనలు విజయ వంతం కావడంలోనూ, విజయవాడ వరదల సమయం లో జిల్లా నుంచి అవసరమైన ఆహార పదార్థాలను పంపించడంలోనూ ప్రభుత్వ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల పాత్రను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అనంతరం మిగతా 6లో



## నేడు 'మీకోసం'ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :**

నేడు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే మీకోసం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి:టీజీ వెంకటేష్

**ఆర్యవైశ్యుల సేవాగుణం అలవర్చుకొని తోటి వారికి సహాయపడాలి**
**-మాజీ మంత్రి శిద్దా రాఘవరావు**

**ఆర్యవైశ్యులకు అండగా టిడిపి**
**-ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం**

**ఆర్య వైశ్యులు త్యాగాలకు స్ఫూర్తి**

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీజీ వెంకటేష్, శిద్దా రాఘవరావు, గొట్టిపాటి లక్ష్మీ దంపతులను ర్యాలీగా సభా వేదిక తీసుకువచ్చిన వైశ్య నాయకులు.**

**దర్శి లో ఘనంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గరపు సుబ్బారావు ప్రమాణ స్వీకారం**



దర్శి మేజర్ న్యూస్. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలని, అందర్నీ కలుపుకొని పోతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని మాజీ ఎంపీ ఆర్యవైశ్య ప్రముఖులు వెంకటేష్ అన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరికి చేదోడు వాదో డుగా ఉంటూ సహాయ సహకారం అందించాలని ఆయన కోరారు నా కుమారుడు టీజీ భరత్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారని ఎవరికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని అదేవిధంగా కొందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా గుణం అలవర్చుకొని తోటి వారికి సహాయ పడాలని ఆయన కోరారు సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు వాసవి సత్రం అభివృద్ధికి తనవంతుగా 25 లక్షల రూపాయల విరాళమును అందజేసినట్లు ఆయన తెలిపారు. గత 20సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ న్నాని, శిద్దా చారిటబుల్ ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులను ఇబ్బందులు పాలు చేశారని ప్రాంతంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారని అన్నారు. ఒంగోలు పట్టణంలో ఆర్యవైశ్యులు ఎక్కువగా ఉంటారని తాము ఒకే కుటుంబంగా ఉంటామని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించానని అన్నారు. సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల మిగతా 8లో

# కేంద్ర మంత్రి జేపి నడ్డాను కలసిన బిజెపి నేత ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన సారథ్యం రాష్ట్రవ్యాప్త పర్యటన ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విశాఖలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఫార్మా పరిశ్రమల అభివృద్ధి గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ తో కలిసి బీజేపీ నేత, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి నడ్డాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధి, విస్తరణపై చర్చలు జరిపారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నడ్డా ఆధ్వర్యంలో భారత ఫార్మా రంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా గత పదేళ్లలో భారత ఔషధ ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఫార్మా రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని విశాఖపట్నం దేశవ్యాప్తంగా ఫార్మా హబ్‌గా ఎదగగల సామర్థ్యం కలిగి ఉంది. దీనికి కేంద్రం నుంచి మరింత మద్దతు లభిస్తే, పరిశ్రమల విస్తరణ వేగవంతమవుతుంది, వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని పేర్కొన్నారు.. అదేవిధంగా మెడికల్ డివైసెస్ అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం ఇవ్వాలని నడ్డా గారిని అభ్యర్థించానన్నారు. వైద్యరంగంలో సాంకేతికతను పెంచడానికి, నాణ్యమైన పరికరాలను దేశీయంగానే తయారు చేసుకోవడా నికి ఇది కీలకమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 36 రకాల క్యాన్సర్ మందులపై జీఎస్టీ రద్దు చేసినందుకు నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నం భవిష్యత్తులో దేశ ఫార్మా రంగానికి ప్రధాన కేంద్రంగా నిలవాలని.. కేంద్రం నుంచి సహకారం మరింత పెరిగితే ఈ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు ఏలూరి.




## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం,కోనేటిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మురాల పాములు దురదృష్టవశాత్తు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ నేపథ్యంలో కార్యకర్తల ప్రమాద భీమా ప్రయోజనాల కోసం అవసరమైన పత్రాలను సేకరించి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద బాబు కార్యాలయం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపబడ్డాయి.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి రూ 5,00,000 లు ఆర్థిక సాయం మంజూరు చేయబడింది. మంజూరైన నగదు చెక్కును ఆదివారం వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు మృతుని కుటుంబ సభ్యులకు ఆయన క్యాంపు కార్యాలయంలో అందించారు.



## యనాది కుటుంబాలకు ఆధార్ కార్డులు ఇవ్వాలి

కర్లపాలె, మేజర్‌న్యూస్: జిల్లాలో ఆధార్ కార్డులు లేని యనాధులకు ఆధార్ కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన యనాది సేవా సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ ఈగా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం చింతాయపాలెం వచ్చిన సందర్భంగా యనాధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత కలెక్టర్ వెంకట మురళి గిరిజనులకు ఎక్కువగా ఆధార్ కార్డులు లేవని గుర్తించి ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కలెక్టర్ వినయ్ కుమార్ కొనసాగించి గిరిజనులకు సేవా కార్యక్రమాలు అందించాలని కోరుచున్నామన్నారు.ఇళ్ల స్థలాలు లేని గిరిజన యనాది కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు కట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏకసిరి నరసింహారావు, నక్కల నాగేశ్వరరావు, తిమ్మా కొండలు,యకాశిరీ బుజ్జి,నక్కా సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు



## మత్స్యకార సమాఖ్య జిల్లా అధ్యక్షునిగా లాయర్ శ్రీనివాస్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షునిగా భట్టిప్రోలు మం డలం పల్లికోన గ్రామానికి చెందిన షేరు శ్రీనివాస్(లాయర్) నియమితు ల య్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు ను ఉమ్మడి గుంటూరు జిల్లాకు అధ్యక్షునిగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ అర్జున్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ముత్యాలు ప్రకటించారు.ఈ మేరకు లాయర్ శ్రీనివాస్ ను మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు,రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర లు శాలువా కప్పి సత్కరించారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శ్రీనివాస్,మోపిదేవి వెంకటరమణారావుకు,కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన లాయర్ శ్రీనివాస్‌ను భట్టిప్రోలు మండలంలోని ఆయన మిత్రులు,పలువురు అభినం దించారు.

## మహా ధర్నాకు కదలి రావాలి: దర్శి వెంకటేశ్వర్లు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జైభీమ్ రావ్ భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు ఈనెల 18న విజయవాడ ధర్నా చౌక్‌లో జరగనున్న 'పోరు బాట మహా ధర్నా'ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఈ మహాధర్నాలో యర్రగొండపాలెం ప్రజలతో పాటు అన్ని రాజకీయపార్టీలు కూడా విస్తృతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆది నారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత అభిషేక ఫలాభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం తదుపరి స్వామివారికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో కలిసి మహానైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు బోజనవితరణ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఇఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల టిడిపి యువనేతలు మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బోయినరాయుడు, రేనాటి వెంకటే శ్వర్లు, బత్తుల పూర్ణ, యస్.వాసు, పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు విధిగా తమ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని చిన్నగంజాం, సంతరావూరు పశు వైద్యాధికారులు డాక్టర్ బత్తుల కృష్ణ, బండ్ల కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల కృష్ణ మాట్లాడు తూ నేటి నుండి నెల రోజులు మండలంలోని అన్ని గ్రామాల్లో 6నెలలు పైబడిన గేదెలు, ఆవులు, దూడలకు పశు వైద్య అధికారుల ఆధ్వ ర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టికాలు ఉచితంగా వేయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతాంగం సద్విని యోగం చేసు కుని గాలికుంటు టీకాలు వేయించి పశువులను రక్షించుకో వాలన్నారు. మండలం పరిధిలోని చిన్నగంజాం, సంతరా వూరు పశువైద్యశాలు పెదగంజాం, గోనసపుడి గ్రామీణ పశువైద్యశాలు కడవకుదురు, కొత్తపాలెం సచివాలయ పశు వైద్య సిబ్బంది ఈ టికాల కార్యక్రమం నిర్వహిస్తారని ఇందుకు గాను ప్రభుత్వం, పశుసంవర్థక శాఖ మన మండలానికి పదివేల డోసుల టీకాలు కేటాయించినట్లు అయిన తెలియజేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 15వ తేది సోమవారం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పక సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలని, ప్రాముఖ్యంగా అధికారులు గత సర్వసభ్య సమావేశానికి, ప్రస్తుత సర్వసభ్య సమావేశానికి నెరవేర్చిన పనులు, తీర్చిన సమస్యలకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలతో సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కాకుండా, తప్పక హాజరుకావాలని తెలియజేశారు.



## అమరావతిలో విశ్వకర్మ జయంతి

కర్లపాలెం, మేజర్ న్యూస్: అమరావతి రాజధాని ఉద్దండిరాయునిపాలెంలో భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతాయని విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరుగుతాయని బీజేపీ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా అన్నారు.కర్లపాలెం సాయిబాబా సేవా మందిరంలో విశ్వకర్మ నాయకులు కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరిముల్లా, సన్నముడి శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మేడూరు సుధాకరరావు, ముదిన నాగబాబు, నూతలపాటి శ్రీనివాసరావు, తాడికొండ గాంధీ,జిడుగు వెంకటాచారి, కోసూరి సుబ్బారాముడు, వల్లబాపురపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చియ్యకు నివాళులర్పించిన మంత్రి సోదరుడు శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆదివారం మండలంలోని గుళ్ళపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాటూరి పిచ్చయ్య పెద్దకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, కావూరు సొసైటీ అధ్యక్షులు మండవ తాతాజీ, నడింపల్లి సొసైటీ అధ్యక్షులు సనక శ్రీనివాసరావు, లుక్క గుడారవెంకయ్య, నాగుల పున్నారావు, పూషడపు రామకృష్ణ, వీరంకి వెంకట శివ, మత్తి శ్రీను, వంగర చక్రవర్తి, వాకా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజాన్ని నిర్మిచడమే లక్ష్యం



కర్లపాలెం, మేజర్ న్యూస్.ఉత్తమ సమాజంను నిర్మిచడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇది ఆపద ,దుఃఖంలో ఉన్న వారికి ఓదార్పునిచ్చి తగిన చేయుతను ఇచ్చే గొప్ప సంస్థని తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో 140 వ శాఖ అని ఇందులో సుమారు లక్ష మంది సభ్యులు గల అతి పెద్ద సేవా సంస్థ అని వివరించారు. ప్రెసిడెంట్ గా తునుగుంట్ల వెంకట సుబ్బారావు,వైస్ ప్రెసిడెంట్ బేతాళం నాగరాజు,కార్యదర్శి మంద పాటి పరమానందకుమార్, జాయింట్ సెక్రటరీ మున్నం శ్రీనివాసరెడ్డి, ట్రెజరర్ గా తునుగుంట్ల లలిత బాబు డైరెక్టర్ గా మరో 7 గురు డైరెక్టర్లు తునుగుంట్ల రామ్మోహన్ రావు,గొట్టిముక్కల బాలాజీ,బొమ్మనబోయిన సాంబయ్య,ఇనకొల్లు పోలీసురావు,అట్ల బాలిజిరెడ్డి, పెనుమెత్స నాగవర్మరాజు,పిట్టు మల్లిఖార్జున రెడ్డి నియమిం చారు. ఈ కార్యక్రమంలో నందీపాటి నగమల్లేశ్వరరావు,వెంకట్రావు,పివి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి సమాజంలో చాలా విలువైనది: ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: వైద్య వృత్తి సమాజంలో చాలా విలువైనదని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఆదివారం కొత్తపేట రావి సుబ్బారాయుడు కళ్యాణ మండపంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోనల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న నేటి సమాజంలో మనిషి జీవన శైలిలో వచ్చిన అనూహ్య మార్పులతో కొత్త రోగాలు, వైరస్‌లు వంటివి వస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తుల నుంచి ప్రజలను రోగ విముక్తులు చేయాలంటే నిపుణులైన వైద్యులు అత్యాధునిక వైద్యసేవలు అందించాలని వెల్లడించారు. అందుకే ఆ దిశగా కూటమి ప్రభుత్వంప్రతీ కుటుంబానికి భరోసా, ప్రతీ వ్యక్తికి రక్షణ, ప్రతీ రోగికి నాణ్యమైన వైద్యం అందించే విధంగా రూ.25 లక్షల ఆరోగ్య రక్ష, ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రకమైన నిర్ణయం తీసుకుంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు ఉపాస్ హాస్పటల్ కార్పొరేట్ వైద్య సేవలు

## ఇనమనమెళ్లూరులో ఉపాస్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





మద్దిపాడు, ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనమనమెళ్ళూరు గ్రామంలో ఇనమన ఫౌండేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఇనమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యెనుముల వెంకట రామి రెడ్డి ఇంటి వద్ద, బాల కోటి రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా, యెనుముల సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, ఒంగోలు, ఎన్ అండ్ ఎన్ దంత వైద్య శాల సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరం నందు సుమారు 300మందికి బిపి, షుగర్, ఈసిజి, పిఎఫ్‌టి, దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మెగా వైద్య శిబిరం నందు ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల, ఎముకలు కీళ్లు, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్ డయాబెటాలాజిస్ట్, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్ రాధ ప్రసూతి, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు, డాక్టర్ టి.మురళి క్రిష్ణారెడ్డి ప్రముఖ దంత, మ్యాక్సిల్లోఫేసియల్ సర్జన్ పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిని పరిశీలించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి నెల రోజుల పాటు ఉచిత ఓపి, నిర్ణీత పరీక్షలపై రాయితీ ఇస్తున్నట్లు, ముఖ్యంగా సాధారణ, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించుట కొరకు ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నందు యెన్‌టిఆర్ వైద్య సేవ, ఈ హెచ్‌ఎస్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస తెలియచేశారు. వైద్య శిబిరం నందు ఇనమన ఫౌండేషన్ వ్యవస్థాపన, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం యెనుముల సుధాకర్ రెడ్డి, ఎంవి రామిరెడ్డి బి.బ్రహ్మానందరెడ్డి, పుల్లారెడ్డి నిర్వహించారు. ఇనమనమెళ్ళూరు గ్రామ ప్రముఖులు గంగిరెడ్డి, శేషి రెడ్డి, కోటి రెడ్డి, అరుణ, ఏడుకొండలు, ఉపాస్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, పిఆర్‌ఓ రాము పోలినేని, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి అక్రమ రవాణా ఆణచివేస్తాం

### బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి.ఉమామహేశ్వర్



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను కట్టడి చేయడంపై, మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఆదివారం జిల్లాపోలీస్ ప్రధాన కార్యాలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ జిల్లా 3వ నూతన ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణ, మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడం, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేకదృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తామన్నారు. సముద్ర తీర ప్రాంతాలలో భద్రత చర్యలపై మరింత దృష్టి పెడతామని తెలియజేశారు. జిల్లాలోని ప్రధాన అంశాలపై దృష్టి సారించి శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్‌నాయక్, రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి.మోయిన్, ఏ.ఆర్ డీఎస్పీ పి.విజయసారథి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చాలు అందజేశారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం మర్ల గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం 1995-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఒక చోట చేరి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరిని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పట్లో తాము చదువుకున్న పాఠశాల దగ్గరకు చేరి ఒకరినొకరు పరిచయం చేసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు తరగతలో చేసిన పనులు అల్లరి చేష్టాలు గుర్తుకు తెచ్చుకున్నారు. 25 సంవత్సరాల తరువాత ఒకచోట కలవడం ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. 10 తరగతి తర్వాత విడిపోయిన విద్యార్థులు మరల కలవాలని తలపుతో అనిల్ బాలకృష్ణ వెంకరెడ్డి వీరాంజనేయులు వాట్సాప్ గ్రూప్ తయారు చేశారు. అందులో చదువుకున్న విద్యార్థులను ఫోన్ నెంబర్లు సేకరించి వాట్సాప్ గ్రూప్ తయారు చేశారు. అందరం ఒకచోట చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆదివారం వేదిక అయింది అప్పటి ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ నాటి విద్యార్థులు అందరూ ఒక చోటు చేరి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరినీ పిలిచి సన్మానించడం సంతోషదాయకమన్నారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత శిఖరాలలో అధిరోహించారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు రంగారావు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పీఈటి సుబ్బారావు, పాశం కృష్ణయ్య, ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పూలమాలవేసి శాలువా కప్పి జ్ఞాపకం అందజేసి సత్కరించారు. రూ.30వేలు విలువచేసే సామాగ్రి అందజేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు ఆట పోటీలు నిర్వహించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీ.తక్కెళ్ళపాడులో ఆదివారం టిడిపి నేత ప్రేమల జక్రయ్య కుమార్తె ప్రెముల కుమారి, అల్లుడు ప్రకాశ్‌ల నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్ బాబు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవి లత, మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు నలుమోతు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వలెటి తిరుపతిస్వామి, బి.వెంకటరావు, ఎన్.లక్ష్మీనారాయణ, ఎన్.రాజేష్, పి.లక్ష్మీనారాయణ, టి.చిన్నమాధవరావు, డి.శ్రీనివాసరావు, జి.హరికృష్ణ, ఇ.కమలహాసన్, పి.చిన్న, పి.లోకేష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## నేటి నుండి నూతన భవనంలో ఏపీజీబీ సేవలు ప్రారంభం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సేవలు ఖాతాదారులకు మరింత చేరువ చేయాలన్న ఆలోచనతో నేడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కార్యాలయన్ని ఎస్బిఐ బ్యాంకు పక్కనే గల భవనానికి తరలించనున్నట్లు బ్యాంకు మేనేజర్లు కె.మధుసూదనరావు, డి.పోతరాజు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బి.యం మధుసూదనరావు మాట్లాడుతూ సోమవారం ఉదయం నూతన భవనంలోకి బ్యాంకు కార్యాలయం తరిలింపు అనంతరం సదరు కార్యాలయంలో ఖాతాదారులకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులగా ఎపిజిబి బ్యాంకు డిజీఎమ్ ఎమ్.అరుణ్ కుమార్, ఆర్ఎమ్ సయ్యద్ యూసఫ్‌అలీ హజరై సేవలు ప్రారంభిస్తారని తెలియచేశారు. బ్యాంకు కార్యాలయ మార్పును ఖాతాదారులు గమనించాలని తెలియజేశారు.

## రోటరీ క్లబ్ మెంబర్ షిప్ సర్టిపికెట్ అందుకున్న సాంబశివరావు




మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ 3150 మెంబర్ షిప్ సమావేశం ఆదివారం హైదరాబాదులో నిర్వహించారు. దీనిలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరుకు మెంబర్ షిప్ సర్టిఫికేట్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు అందుకున్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి అధ్యక్షులు మాదాల సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు. కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, డిస్టిక్ మెంబర్ షిప్ కొర్రపాటి ఖాజారావు, నూతన సభ్యులు సాధినేని రంగారావు, జి.తిరుపతయ్య పాల్గొన్నారు.

**పురపాలక సంఘము - చీరాల**

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం. 3/2025-26/జెటిఓ తేది : 11-09-2025
పనుల సంఖ్య : 66 విలువ రూ. 375.71 లక్షలు

1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్‌లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది. 17-09-2025 ఉదయం గం॥ 10:30 నుండి ది. 03-10-2025 ఉదయం గం॥ 11.00 వరకు
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది. 03-10-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది. 03-10-2025 సాయంత్రం గం॥ 4.30 కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటి, చీరాల ఫోన్ : నెంబరు : 9849906605
తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.

సం// కమీషనరు
చీరాల పురపాలక సంఘము

సూర్య
www.suryaa.com



# సకాలంలో యూరియా పంపిణీ చేస్తాం: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: యూరియా విషయంలో జిల్లాలోని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సకాలంలో రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కర్లపాలెం మండలం, పెద్దగొల్లపాలెం పంచాయతీ, మార్పు చెన్నయ వారి పాలెం కమ్యూనిటీ హాల్ నందు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేరకు యూరియా అందజేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. యూరియా ఎక్కడ పంపిణీ చేసేది ముందుగానే రైతులకు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. రైతు సేవ కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్లను పంపిణీ చేయాలన్నారు. రైతు ఎన్ని ఎకరాలలో పంటలు వేశారు దానికి సరిపడా





యూరియాను సకాలంలో అందజేసినచో రైతుకు అధిక దిగుబడి వస్తుందన్నారు. ఎన్ని ఎకరాలు భూములు ఉన్నయి అ భూముల్లో ఏ పంటలు వేశారు. ఎంత యూరియా అవసరము అవుతుందని, నీటి సౌకర్యం ఉందని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కొరత, అధిక ధరలు ఉంటే కంట్రోల్ రూమ్ 82470 40131 నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలని రైతులకు చూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డిఓ. పి.గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, ఏడి ధనరాజ్, యంపిడిఓ ఏ.శ్రీనివాస్ రావ్, మండల వ్యవసాయ అధికారి యం.సుమంత్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనక నాగవరపమ్మకు భక్తితో సారె సమర్పణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరుపేట శివారులో కొలువై ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ దేవస్థానం నందు ఆదివారం బోయినవారిపాలెం, బచ్చులవారిపాలెం, చప్పిడి వారి ఆడపడుచులు శ్రీ కనక నాగవరపు అమ్మవారికి సారె, చలిమిడి భక్తితో సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డ్ మెంబెర్ చప్పిడి వెంకట్రావు, చప్పిడి ఆదినారాయణ, శివన్నారాయణ, వెంకటస్వామి, రెండు గ్రామాల పెద్దలు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చీమకుర్తి, మేజరన్యూస్: పేదలకు ఆపత్కాలంలో సీఎం సహాయనిది వరమని ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చీమకుర్తి పట్టణంలోని సూర్య నగర్, క్రిష్టియన్ పాలెం,దీన్నేపురం, ఏకల్య నగర్ లలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద మంజురైన 21 మంది లబ్ధిదారులకు 15,58,148 లక్ష రూపాయల, (CMRF) చెక్కులను ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ లబ్ధిదారుల ఇంటి వెళ్లికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియన్ విజయకుమార్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి, (CMRF) కింద మంజురైన 394 మందికి 2 కోట్ల 23 లక్షల 93 వేల రూపాయల మరో 4 రోజుల్లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అంద చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్ , టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పురి చలమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,సొసైటీ చైర్మన్



పునాటి వెంకట్రావు,జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము,సెక్రటరీ శేషయ్య, యూనిట్ ఇంచార్జిలు గొల్లపూడి సుబ్బారావు,యడ్లపల్లి రాంబ్రహ్మం,రావిపాటి రాంబాబు, కందిమల్ల గంగారావు, గొల్లపూడి కోటి,, గోరంట్ల రామకృష్ణ,దాసరి సురేష్,యడ్లపల్లి పిచ్చయ్య, జూటూరి వెంకటరావు, కంకణంపాటి బుజ్జి,జాకీర్ యడ్లపల్లి సురేష్ ,కోటి, పణి,కట్ట రమణయ్య, బిక్షాలు,జాషువ ,దనెకుల నాగయ్,పారెళ్ల హనుమంతరావు,ఉడత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఏపిటిఎఫ్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ సాచివేత వైఖరికి డిఏ, ఐఆర్, పిఆర్సీ అరియర్స్ ఊసేలేని నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఏపిటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'నిరసనవారం'లో భాగంగా కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి జోన్ ఏపిటిఎఫ్ నాయకులు కలిసి ఉపాధ్యాయుల అవస్థలను, ఆకాంక్షలను ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, జోన్ నాయకులు కె.రామ్మోహన్, ఒంగోలు వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్ బాబు, ఏ.హజరత్ రెడ్డి, కెవి భాస్కర్ రెడ్డి, డి.సుబ్బరాయుడు, కెవి సుబ్బయ్య, నజీర్ బాషా, యం.రాములు, గోపాల కృష్ణ, మచ్చ ప్రసాద్, పాకల శ్రీనివాసులు, సాల్మన్, పెన్నా వెంకటేశ్వర్లు, షేక్ హుస్సేన్, జి.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్స్ పనులను వేగవంతం చేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక బీచ్‌లో జరగనున్న బీచ్ ఫెస్టివల్స్ పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సూర్య లంకలో బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించడానికి అవసరమైన పనులను జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అధికారులకు కేటాయించిన పనులను చురుగ్గా చేపట్టాలని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా వచ్చే పర్యాటకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్ ప్రాంతంలో పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అవసరమైన సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను



కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పౌర సరఫరాల శాఖ డిఎం శివ పార్వతి, డీఎస్ఓ జలీల్ భాషా, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి నృత్యపోటీలకు కెజిబివి విద్యార్థినులు ఎంపిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల జిల్లా విద్య శిక్షణా సంస్థలో జరిగిన జిల్లాస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో జానపద, గిరిజన నృత్యపోటీల్లో మండల కేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినులు విశేషప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో జరగనున్న కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతీయ జానపద గిరిజన నృత్యం విభాగంలో కెజిబివి నందు పదవతరగతి చదువుతున్న పూజ,గురునవ్య, నవ్యశ్రీ,సరస్వతి అను విద్యార్థినులు ఉత్తమ ప్రదర్శనతో రాణించి ఈనెల 23వ తేదీ అమరావతిలో జరుగు రాష్ట్రస్థాయి కళాఉత్సవ్ పోటీల్లో జానపద గిరిజన నృత్యపోటీలో పాల్గొంటారని జిల్లాస్థాయి ఉత్తమ ప్రదర్శన రాణించిన విద్యార్థినులకు మైనంపాడు డైట్ ప్రిన్సిపాల్ సామాసుబ్బారావు మెమోంటోలు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపకైన విద్యార్థినులను కెజిబివి సిబ్బంది అభినందించారు.



## ఘనంగా పోలేరమ్మకు పొంగళ్ళు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు గ్రామం ఎస్సి కాలనీ (మాలపల్లి)లో ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామ దేవత పోలేరమ్మకు పొంగళ్ళు పెట్టారు. గ్రామం నుంచి ఊరేగింపుగా మహిళలు పొంగళ్ళు నెత్తిన పెట్టుకొని అమ్మవారి ఆలయానికి చేరుకొని పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో పల్లె సీమలు విరాజిల్లాలని, పిల్లలు, పెద్దలు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద ఈ వేడుకలకు విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి కొటికల రామకృష్ణ, దమ్ము చెన్నయ్య, కొటికల వెలుగొండయ్య, కొటికల చిన బాదుర్ల, కొటికల తిరుపతిరావు, పెరుమాళ బాలచంద్ర, పెరుమాళ బాలవెంకటేశ్వర్లు, కొటికల బాల ప్రసాద్, దమ్ము నాగరాజు, కొటికల బాల బాదుర్ల,దమ్ము బాల చెంద్రుడు, పెరుమాళ రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్దపీట

- నాడు జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు దాడులు
- జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రమాణ స్వీకారంలో చైర్మన్ సోమిశెట్టి

దర్శి, మేజర్‌న్యూస్: చోరులకే చోర్ జగనని, గత ఐదేళ్ల వైసిపి కాలంలో ఆర్యవైశ్యులపై దాడులు పెరిగాయని కర్నూలు జిల్లా మాజీ టిడిపి అధ్యక్షులు, కర్నూల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. దర్శిలో ఆదివారం ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం చైర్మన్ బొగ్గవరపు సుబ్బారావు పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని గత వైసిపీ ప్రభుత్వంలో వైశ్యాలపై కేసులు బెదిరింపులు ఆయన అన్నారు. గత




ఐదేళ్లలో ఆర్యవైశ్యులలో అభద్రతాభావం నెలకొందన్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తా పై వైసిపి గుండాలు దాడి అమానుషం అన్నారు. ఎప్పుడు బయటికి రాని వివాదాల్లో జోక్యం చేసుకొని ఆర్యవైశ్యులు ధృతరాష్ట్రుడి దుర్మార్గుడి పాలన అంతమొందించడానికి బయటకు వచ్చి టిడిపికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో కూటం పాలన ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్యులకు అండగా నిలవడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులపై దాడులకు బెదిరింపులకు పాల్పడిన సహించేది లేదని అన్నారు. దర్శిని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పని తీరు భేష్ అన్నారు. ప్రజలతో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలకు తెలుసుకొని పరిష్కరిస్తున్న నాయకురాలు డాక్టర్ లక్ష్మీ అని అన్నారు. గెలిచిన ఎమ్మెల్యే కంటే నంబర్ వన్‌గా డాక్టర్ లక్ష్మి పని చేస్తున్నారని ఆయన అన్నారు. ఆమె పనితీరు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శం అన్నారు ఎప్పుడు నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారని గత ప్రభుత్వంలో అసంపూర్తిగా గాలికి వదిలేసిన పనులన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి చాకచక్యంగా పనులు అభివృద్ధి పనులు చేస్తున్నారని రాబోయే యువతకు ఆమె ఆదర్శంగా నిలుస్తుందని సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.



- పార్టీలు వేరైనా ఆర్యవైశ్యులంతా ఒకే కుటుంబం
- ఏపి ఆర్యవైశ్య మహాసభ గౌరవ ఛైర్మన్ టిజీ వెంకటేష్
- ఒంగోలు ఆర్యవైశ్య భవన్‌లో కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ
- కార్యాలయంలో లిఫ్ట్ ప్రారంభం
- కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయం: మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు
- ఆర్యవైశ్యులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే దామచర్ల

# ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ముందుకెళ్లాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పార్టీలు వేరైనా ఆర్యవైశ్యులంతా ఒకే కుటుంబం అని ఏపి ఆర్యవైశ్య మహా సభ గౌరవ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆర్యవైశ భవన్‌లో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావులతో కలిసి టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఆర్యవైశ్య భవన్‌కు సంబంధించిన లిఫ్ట్ కూడా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రోశయ్య కాంగ్రెస్ పార్టీలో, తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ కలిసి మెలిసి ఉండేవారమన్నారు. ఎంతో విలువలు కలిగిన వ్యక్తి రోశయ్య అని కొనియాడారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఎంతో మంచివారిని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ఆర్యవైశ్యులకు అన్ని వేళలా అండగా ఉంటున్నారని కొనియాడారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య భవన్‌లో కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన కొణిజేటి రోశయ్య ఎన్నో పదవులు అలంకరించారని కొనియాడారు. నిబద్ధత కలిగిన వ్యక్తి అన్నారు. ప్రజల శ్రేయస్సు, అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ, లక్ష్మయ్య, వాసవి సత్ర సముదాయాల చైర్మెన్ దేవకీ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కోట హనుమంతరావు, కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసులు, కోశాధికారి వొక్కల గడ్డ సురేష్ కుమార్, గుర్రం రంగనాద్, టంగుటూరి రంగస్వామి, అమర సత్యనారాయణ, కనమర్లపూడి సుదీర్, ఊటుకూరి మహేష్, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఇంటూరి





ఉలవపాడు-గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రామంలో 14.67 లక్షలతో ని ర్మించిన సి.సి రోడ్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. గుడ్లూరు పంచాయితీలోని 50 లక్షల నిధులతో ఇంటర్నల్ సి.సి రోడ్లు,మెయిన్ రోడ్డు సైడ్ కాలువ పనులకు శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయ కత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని తెలి పారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నియోజక వర్గంలో మొదటి దశలోనే 20 కోట్ల పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. రెండో దశలో 17 కోట్ల రూపాయల ప నులు జరుగుతున్నాయని చెప్పారు. బసిరెడ్డిపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు లబ్ధిదారులు బోయిన పరిశుద్ధం, పాతపాటి ధనమ్మలకు సీఎం సహాయ నిధి కింద1.14 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా పని చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గత ఎన్నికల్లో గుడ్లూరు ప్రజలు తనను మెజారిటీతో గెలిపించారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. గుడ్లూరు పంచాయతీలో జరిగే అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. నియోజకవర్గం త్వరలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు రాబోతు న్నాయని, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాలు మొదటిగా మండల ప్రజలకు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి బసి రెడ్డిపాలెం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంత రం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ విజయ భా స్కర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డి.ఇ.చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కర్నాటి మల్లికా ర్జున రెడ్డి, డేవిడ్, ఉన్నం వెంకటేశ్వర్లు, నరాల మాలకొండ రెడ్డి, పి.వేణు, రావూరి వేణు, పాలకుర్తి శంకర్, చెన్నారెడ్డి వరమ్మ, దామా వెంకటేశ్వర్లు, మే కపోతుల రాఘవులు, చుండూరు ప్రసాద్, జొన్నల గడ్డ వరమ్మ, చిత్తారి మల్లికార్జున, మేకల మా ల్యా ద్రి, గద్దగుంట శీను, పి.కృష్ణ మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## భైరవకోనలో పాఠశాల విద్యార్థుల సందడి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో పాఠశాల విద్యార్థులతో సందడి వాతావరణం నెలకొన్నది. కడప జిల్లా బద్వేలు పట్టణానికి చెందిన శ్రీభాష్యం స్కూలుకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు భైరవకోన జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి సూచనల మేరకు భోజన, మంచినీటి ఇతర వసతులు కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు భైరవకోన చరిత్రను ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ల శ్యామసుందరరాజు, ముప్పాళ్ల పవన్, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, విద్యార్థులు, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, ఆర్ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.



## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం 120 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది కింద సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ.1.2కోట్లు చెక్కులను ఎమ్మెల్యే మాలకొండయ్య లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అన్నివసతులు సమకూర్చుతున్నట్లు మండల సొసైటీ డైరెక్టర్, జనసేన నాయకులు తోటనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియాపై రైతులు అసత్య ప్రచారాలు నమ్మవద్దని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాలకు చెందిన రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వపెద్దలు, ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేలా చేశారని అదేవిధంగా రైతులు అవసరమైనమేర యూరియాను వాడుకోవాలని



అంతేకాకుండా నానో(లిక్విడ్) యూరియాపై రైతులు ప్రత్యేకదృష్టి పెట్టి పంటలకు ఉపయోగించాలని రైతులకు కావలసినంత యూరియా ఎమ్మెల్యే సహకారంతో అందుబాటులో ఉన్నట్లు సొసైటీ డైరెక్టర్ నారాయణ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల


## మీ సహకారం మరువలేనిది

### – బదిలీపై వెళుతున్న ఎస్పీ దామోదర్‌కి పోలీసు యంత్రాంగం ఆత్మీయ వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో 14 నెలలు పాటు ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలందించడంలో, సిబ్బంది సంక్షేమంకు కృషి చెయ్యడంలో తనదైన ముద్ర వేసుకొని సాధారణ బదిలీలలో భాగంగా విజయనగరం జిల్లాకు ఎస్పీగా వెళుతున్న ఎస్పీ ఏ.ఆర్ దామోదర్‌కి పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోల పలికారు. ఎస్పీను పూలమాలలు, గజామాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా పెరేడ్ కమాండర్ నుండి గౌరవ వందనం స్వీకరించి, పెరేడ్ పరిశీలన అనంతరం ప్లటూన్‌ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి వారి నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీసు కవాతు వాహనంలో పెరేడ్ గ్రాండ్ నుండి ఛాంబర్ వరకు ఎస్పీని ఓపెన్ టాప్ జీపుపై ఊరేగించి పూల వర్షం కురిపించారు. పోలీసులు వాహనాన్ని జిల్లా అధికారులు అందరూ తాళ్లతో లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా నుండి వెళు తున్నప్పటికీ, మీ అందరి సేవలను ఎన్నడూ మరువలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఏఆర్‌డి ఎస్‌పి కె. శ్రీనివాసరావు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి,మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మ వారికి భక్తులు విశేషలం కరణ చేశారు. నిదా నంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలం కరింపజేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభా యమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం దేవాలయాన్ని పూలమాలతో అలంకరింప చేస్తుంటాడు. హరీష్ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా సుమారు 75 వేల రూపాయల వ్యయంతో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు రోబోటిక్ కిట్స్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం గ్లోబల్ ఎన్నారై ఫోరం వారి ఆధ్వర్యంలో దుద్దుకూరులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోబోటిక్ కిట్స్ పంచుటయే కాక వారికి మూడు రోజులుగా అందులో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణకు విశాఖపట్నం నుంచి వచ్చిన సిద్ధార్థ విద్యార్థులకు చాలా విపులంగా రోబోటిక్ సంబంధించినటువంటి సాంకేతిక విషయాలని వివరించారు. ఈకార్యక్రమానికి పిజిఎన్ఎఫ్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్, తేళ్ల అరుణ పాల్గొని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఇప్పటికే ఈ శిక్షణలో పాల్గొని తదనంతరం సైన్స్ ఫెయిర్‌లో ఈ కార్యక్రమాల ద్వారా ప్రథమ ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులను వారి అభినందించారు.

## విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయండి

పంగులూరు, మేజర్ న్యూస్: జై పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయాలని మండల సంఘ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కస్యాపురం గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం 21వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ పి సింగారావు, ఎస్సై బి వినోద్ బాబు, గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటరావు హాజరవుతున్నారు అన్నారు.





## మీ సహకారంతోనే మెరుగైన ఫలితాలు

మొదటి పేజీ తరువాయి



వివిధశాఖల ఉన్నతాధి కారులు, సిబ్బంది, ఉద్యోగసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్సారియా ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు ప్రసంగించారు.

## బదిలీపై వెళ్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్‌కి ఆత్మీయ వీడ్కోలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: బదిలీపై వెళ్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్ గారికి ఆదివారం ఒంగోలు జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు, జిల్లా సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ గత 14 నెలల కాలంలో ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలు అందించేందుకు అన్ని స్థాయిల్లోని అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత అభినందనీయమైంది. బదిలీ నేపథ్యంలో ప్రకాశం జిల్లా నుంచి వెళిపోతున్నప్పటికీ, ఈ జిల్లాలో పనిచేసిన అనుభవాన్ని, మీ అందరి సేవా తత్పరత ఎన్నటికీ మరవలేనని అన్నారు. అలాగే విద్యార్థుల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. లా అండ్ ఆర్డర్, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాల సిబ్బంది ఎల్లప్పుడూ రహదారులపై నిత్యం శ్రమిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలోనే కాకుండా గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడం, ముఖ్యమైన బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక అంశాల్లో కీలక పాత్ర పోషించారు. జిల్లా శాంతిభద్రతలు, పరిపాలనలో సహకరించిన జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది వారి వారి విధులను ఎంతో నిబద్ధతగా విధులు నిర్వర్తించారని, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేసినారు. అదేవిధంగా పోలీస్ శాఖ ప్రతిష్ఠను కాపాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మరింత నిబద్ధతతో పని చేస్తే, పోలీస్‌శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది. తాను ఎక్కడ ఉన్నా ప్రకాశం జిల్లాతో ఉన్న అనుబంధం ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పలువురు ఏఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, ఇతర అధికారులు ఎస్పీ సేవలను గుర్తుచేసుకుని అభినందనలు తెలిపారు. ఎస్పీ గారు భవిష్యత్ లో పదవీ జీవితంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఏ ఆర్ డి ఎస్ పి కె.శ్రీనివాసరావు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతావాది కలెక్టర్ తమీమ్ అన్సారియా: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నలభై ఏళ్ళ దళిత ఉద్యమంలో తాను చూసిన ఎంతోమంది కలెక్టర్లలో నిజమైన పేదల కలెక్టర్ తమీం అన్సారియా అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు అన్నారు. ఆదివారం రిమ్స్ ఆడిటోరియంలో కలెక్టర్ బదిలీ వీడ్కోలు సభలో నాగేంద్ర మాట్లాడుతూ, దళితులు, పేదలు, మహిళలకు తమీం అన్సారియా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కారుమంచి జడ్పీ హైస్కూల్లో దళిత బాలికను లైంగికంగా వేధించిన అగ్రకుల టీచర్ని ఫోక్సో కేసు నుంచి కాపాడేందుకు అధికార పార్టీ అగ్రకుల నాయకులు పోలీసులు చైనా గోడలా అడ్డుపడ్డారన్నారు. కలెక్టర్ తమీం అన్సారియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆత్మస్థైర్యంగా నిలిచారని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ తమీం అన్సారియాను అభినందించిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, ఎయిమ్ అధ్యక్షులు కసుకుర్తి ఆగమన రాజు, పత్రా బంగారం తదితరులు ఉన్నారు.

## సిఐ అల్తాఫ్ హుస్సేన్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు





పొదిలి, మేజర్‌న్యూస్ : గుంటూరు సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, హుమేర ఖాతున్ల జేష్ట కుమార్తె డాక్టర్ మొహమ్మద్ హనీష్ ఫాతిమా, షేక్ రియాజ్ అహమ్మద్ వివాహ వేడుకలు ఆదివారం గుంటూరు అమరావతి రోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వరికూటి నాగరాజు, మద్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, ఉద్యోగ సంఘం నాయకులు ముల్లా షరీఫ్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, జర్నలిస్టులు షేక్ హబీబుల్లా, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా: రామచంద్ర యాదవ్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు రైతుల సమస్యపై అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా నని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ప్రభు త్వాన్ని హెచ్చరించారు. భూసేకరణ పేరిట కరేడు రైతు లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు అనుమతితో రామచంద్ర యాద వ్ ఆదివారం కరేడుకు వచ్చి రైతుల సభలో మాట్లాడారు. మండలంలోని కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టుకు భూసే కరణ కోసం ప్రభుత్వం వేలాది ఎకరాలు భూమిని సేకరిస్తున్న విషయం తెలిసిందే.రామచంద్ర యాదవ్ దీనిని వ్యతిరేకించడంతో ఇన్నాళ్లు పోలీసులు ఆయనను కరేడు గ్రామానికి రాకుండా అడ్డుకుంటూ వచ్చారు. దీంతో ఆయన హైకోర్టు వద్ద అనుమతి తీసుకొని కరేడుకు వచ్చారు. పరిశ్రమల పేరిట వేలాది ఎకరాలు తీసుకుంటూ రైతులకు అన్యాయం చేయటం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వం లోను ఇలాగే జరిగింది. ఇప్పుడు కూడా ఇలానే జరుగుతుంది. పరిశ్రమల అవసరాని కన్నా ఎక్కువ భూములను తీసుకుంటూ మిగిలిన భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కోట్లాది రూపా యలను దిగమింగుతున్నారని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. విశాఖపట్నం పరిసరాల్లోను ఇలాగే జరిగిందన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు ఆక్రమణ భూసేకరణకు వత్తాసు పలుకుతున్నారని ఆయన విమర్శించారు. కరేడు గ్రామ రైతులను కాపాడడానికి చుట్టూ దేవుళ్ళు గ్రామ దేవతలు ఉన్నారని ఆయన అన్నారు. రామచంద్ర యాదవ్ పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. ఇతర గ్రామాల నుంచి రామచంద్ర యాదవ్ పర్యటనకు ప్రజలు రాకుండా నిరోధించడా నికి కరేడుకు వెళ్లే అన్ని మార్గాలను పోలీసులు కాపు కాశారు. ఈ కార్యక్రమంలో రైతు ఉద్యమ నాయకులు మిరియం శ్రీనివాసులు, బి.రమణారెడ్డి, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రపంచవ్యాప్తంగా హిందీకి రెండవ స్థానం

నగరం, మేజర్‌న్యూస్: అధికారిక భాష హిందీ దేవనాగరికత లిపి నుంచి రూపొందించబడిందని, ప్రపంచవ్యాప్తంగా హిందీ భాష రెండవ స్థానం ఆక్రమించి. ఉద్యోగావకాశాల్లో హిందీ కీలకంగా మారిందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరి కృష్ణ అన్నారు. ఆదివారం కళాశాలలో నిర్వహించిన జాతీయ హిందీ భాష దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత వక్తృత్వ, వ్యాసరచన పోటీలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులం దజేశారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల హిందీ భాషా పండితురాలు వివి జయలక్ష్మి, అధ్యాపకులు పి. వెంకటనారాయణ, ఆర్. ప్రసన్నబాబు, సురేఖ, రాణి, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాలంలో నిలిచే కావ్యం కల్పవృక్షం

చీరాల, మేజర్‌న్యూస్: కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'శ్రీ మద్రామాయణ కల్పవృక్షం' కాలంలో నిలిచే మహాకావ్యమని ప్రముఖ సాహితీవేత్త, కవి ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సాహితీసదస్సులో అప్పాజోస్యుల విశ్వనాథ వ్యక్తిత్వ, కవిత్వాలను సోదాహ రణంగా వివరించారు. తొలుత సంఘసేవకులు దగ్గుబాటి హరిప్రసాద్‌కు సంస్మరణ సభలో నివాళులర్పించారు. ఆధునికుల్లో విశ్వనాథను ఏ కవితో పోల్చలేని విలక్షణ కవి అన్నారు. సదస్సుకు సంస్థ అధ్యక్షులు గాదె హరిహ రరావు అధ్యక్షత వహించారు. వక్త అప్పాజోస్యులను ఘనంగా సత్కరిం చారు. సదస్సులో యస్.యల్లమందారెడ్డి, కట్టా రాజ్ వినయ్ కుమార్, వూర మస్తానరావు, నాగవీరభద్రాచారి, డా.శివాంజనేయప్రసాద్, వెంకటేశ్వర్లు, రామారావు, డా.బీరం సుందరరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు చరిత్రలో ఏచూరిది చెరగని ముద్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బహుముఖ ప్రజ్ఞాశాలి పార్లమెంటులో ప్రతిపక్షాలను సైతం ఆకర్షించే విధంగా ప్రసంగించే అద్భుతమైన వక్తగా పేరుగాంచిన కామ్రేడ్ సీతారాం ఏచూరి కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర లో చెరగని ముద్ర వేశారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య అన్నారు. ఆదివారం సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణ ంలో ఉప్పరపాలెం సమీపంలో శారదాపురి కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటా నికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరి గిన సభకు ప్రజాశక్తి విలేఖరి షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షత వహించారు. గంగయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి యువ కమ్యూనిస్టుగా విద్యార్థి ఉద్యమంతో ప్రారంభమై అంచలంచలు గా ఎదిగి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా అనంతరం పాలిట్ బ్యూరో సభ్యుడిగా ఆ క్రమంలో సిపిఎం పార్టీలో అత్యంత ఉన్నతమైన అఖిలభారత కార్యదర్శిగా సమున్నతమైన పాత్రను నిర్వహించిన ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా విలేఖరి జయప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి పి.కొండయ్య, నాగేశ్వరరావు, దినేష్, లలిత, కిరణ్మయి, ఆసోది రంగారెడ్డి పాల్గొన్నారు.



## ముత్యాల భారతినారాయణరెడ్డికి ఘన సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి (వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి)ని గణేష్ ఉత్సవకమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదివారం బెంగుళూరు నగరంలోని ముడివాలా ప్రాంతంలో జరుగుతున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా వినాయక మండపం వద్ద గణేష్ ఉత్సవాలకు సహకరించినందుకు గౌరవంగా ముత్యాల భారతి నారాయణరెడ్డిని పూలమాలలతో ఘనంగా సన్మానించి విఘ్నేశ్వరుని చిత్రపటాన్ని అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల భారతినారాయణరెడ్డి, ఉత్సవకమిటీ ప్రతినిధులు, మండలానికి చెందిన పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలకు కేంద్ర బిందువు సిఐటియు




కనిగిరి, మేజర్‌న్యూస్: ఐక్య ఉద్యమాలకు కేంద్ర బిందువు సిఐటియు అని సిఐటియు జిల్లా కార్యదర్శిలు జి.శ్రీనివాసులు, పిసి కేశవరావులు తెలియజేశారు. ఆదివారం కనిగిరి మండల సిఐటియు పదో మహాసభ స్థానిక సుందరయ్య భవనంలో ఎన్.పద్మ, వి.దేవదానం అధ్యక్షతన జరిగింది. సిఐటియు జెండాను ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు మాల్యాద్రి రెడ్డి ఎగురవేశారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి ప్రారంభోపన్యాసాన్ని చేశారు. సిఐటియు ఆవిర్భావం, పోరాట పటిమ, విజయాలను వివరించారు. సంఘీభావ ఉపన్యాసాన్ని ఐద్వా నాయకులు ప్రసన్న, షమీల చేశారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బిజెపి మోడీ, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలనను చేస్తున్నాయని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ పెట్టుబడిదారుల దోపిడీకి అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పర చేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయన్నారు. 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. యావత్తు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**సిఐటియు నూతన కమిటీ కన్వీనర్‌గా నరేంద్ర**

కనిగిరి మండల సిఐటియు నూతన కమిటీ 24 మంది సభ్యులతో ఎన్నిక కావడం జరిగింది. మండల నూతన కమిటీ కన్వీనర్‌గా పి.నరేంద్ర, కో కన్వీనర్‌గా సిహెచ్ ప్రసాద్, సభ్యులుగా పి.సీత, ఎన్.పద్మ, కొండమ్మ, రాజ్యలక్ష్మి, పి.రజిని, వి.దేవదానం, ఎస్కే వలి, సిహెచ్ అచ్చమ్మ, పీసీ కేశవరావు, ఎస్కే టోపీవలి, ఎం.ప్రమీల, ఆర్.ఏడుకొండలు, పి.సుబ్రహ్మణ్యం, యు.పిచ్చయ్య, రామ సుబ్బులు, శాంత కుమారి, జి.మల్లేశ్వరి, ఎం.శ్రీను, బి.ఆదిలక్ష్మి, సుజాత, ఎం.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## విశేషాలంకరణలో ధ్యాననారాయణస్వామి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి సమీపంలో నారకొండపై వెలసిన దినదినాభివృద్ధి చెందుతున్న నారకొండ శ్రీధ్యాననారాయణస్వామిని ఆదివారం విశేషాలంకరణ చేసి పూజలను అర్చకులు రోశిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకం నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగేంద్రస్వామి పుట్టవద్దకు వెళ్లి పుట్టకు పాలు,పండ్లు సమర్పించి పసుపు కుంకుమతో భక్తులు పూజలుచేసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు పాశంపెద్దక్క అధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా భోజనదాతలు మన్నేపల్లిశ్రీను కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి రోశిరెడ్డి, పాశంపెద్దక్క, తోట రామయ్య, పులి రామిరెడ్డి,పలువురు భక్తులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చిల్లు రోడ్డు సెంట్రల్ వద్ద పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కార్లు, బైకులు, ఆటోలు సహా పలు వాహనాలను ఆయన పరిశీలించారు. సీఐ రాంబాబు మాట్లాడుతూ, కార్లలో మాదక ద్రవ్యాలు లేదా నిషేధిత వస్తువులను అక్రమ రవాణా చేయరాదని హెచ్చరించారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీటుబెల్ట్ ధరించి ఉంటేనే ప్రయాణం సురక్షితమని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, హెల్మెట్ ధరించి ఉండాలని తెలిపారు. ఆటోలకు సంబంధించి అవసరమైన పత్రాలను సమర్పించాలనీ, వాటిని ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలని ఆటో డ్రైవర్లను ఆదేశించారు. అదేవిధంగా ఆటోల్లో అధిక శబ్దం చేసే డాకులను అమర్చరాదని, ప్రజల ప్రయాణం సురక్షితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రైతులకు భూనష్టపరిహారం చెల్లించాలి: ఏపి రైతుసంఘం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతుసంఘం జిల్లాకార్యదర్శి పమిడి వెంకటరావు అన్నారు. ఆదివారం స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్ నందు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మూడవ మండల మహాసభ జరిగినది. ఈసందర్భంగా రైతుసంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలు రైతుల సమస్యలు విస్మరించి పట్టించుకోవడం లేదని అదేవిధంగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనట్లు రైతులు పండించిన పంటకు తగిన ధర రాకపోవడంతో రైతులు వ్యవసాయాన్ని మానుకుని వలసలు వెళ్తున్నారని జిల్లాప్రజలకు సాగునీరు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి నీరందించాలని వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పమిడి వెంకటరావు, పిల్లి తిప్పారెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, రత్నారెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, జి.నారాయణ, పి.లక్ష్మయ్య, అజీజ్ బాషా, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తమీమ్ అన్సారియాకు దామచర్ల ఆత్మీయ వీడ్కోలు

## క్యాంపు కార్యాలయంలో భేటీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. అనంతరం పలు విషయాలుపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు, పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

# అంకితభావంతో పనిచేస్తా






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా నూతన ఎస్పీగా వి. హర్షవర్ధన్‌రాజు ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గారిని ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అదనపు ఎస్పీ కె.శ్రీనివాసరావు, అన్ని సబ్‌డివిజనల్ డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు ఈ జిల్లాకు ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ జిల్లాకు ప్రత్యేకమైన గౌరవం, మంచి పేరు ఉంది. ఆ పేరుకు మరింత నిలువ వుండేలా కృషి చేసి, ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని విధులు నిర్వహిస్తానని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సిబ్బంది నుండి అధికారుల వరకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రత, వారి రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎస్పీ తెలిపారు. శక్తి యాప్‌పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి మహిళ ఈయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపదసమయాల్లో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, అసాంఘిక కార్యకలాపాలను అరికడుతూ, నేరరహిత జిల్లాగా మార్చడంలో తనదైన పాత్ర పోషిస్తాన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, శాంతి భద్రతలకు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణలు రూపొందిస్తూ, నూతన ప్రణాళికలను అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.


# నూతన ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసిన బిళ్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టినటు వంటి వి.హర్షవర్ధన్ రాజుని ఆదివారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు.



# సమాజసేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి



**మొదటి పేజీ తరువాయి**

పాత్ర కీలకమని వారికి టిడిపి ప్రభుత్వం అండగా నిలుస్తుంది దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శిలో జరిగిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్య వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆదివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు త్యాగాలకు స్ఫూర్తి తరతరాలుగా సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం ఆనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు అదే స్ఫూర్తి ప్రతి ఆర్యవైశ్యంలో ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. కష్టపడి వ్యాపారాలు చేసుకొని సంపాదించుకునే మంచి ఆర్యవైశ్యుల వర్గంలో ప్రతి కుటుంబంలోనూ కనిపిస్తుంది. వారు సంపాదించిన సొమ్ములో కొంత భాగం వారి సమాజం కోసం, వారి వర్గం కోసం పాటుపడడం వారిలో దాతృత్వానికి ప్రత్యేకగా చెప్పవచ్చు. ఆర్యవైశ్యుల సత్రాలు, దేవాలయాల నిర్మాణాలు, ఆర్యవైశ్యుల హాస్టల్ భవనాలు, నిరుపేద విద్యార్థులకు చదువులు చదివేందుకు చేయూతనివ్వడం ఇలా ఆర్యవైశ్యులకు సమాజ సేవలో తాము సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని ఖర్చు చేయడం అన్ని వర్గాలకు స్ఫూర్తిదాయకమన్నారు మన కూటమి ప్రభుత్వం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని గుర్తించి రాజధాని అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు ఆరెకరాల శృతి వనాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇలా ఆర్యవైశ్యుల అభ్యున్నతికి మన ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ బొగ్గవరపు సుబ్బారావు కి, కార్యవర్గానికి డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముందుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సుబ్బారావుతో కలిసి స్థానిక దద్దాలమ్మ దేవాలయంలో డాక్టర్ లక్ష్మి టీడీపీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం టీజీ వెంకటేష్, శిద్దా రాఘవరావు దంపతులు, దామచర్ల జనార్ధన్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దంపతులను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ దంపతులను ఆమె ఇంటి వద్ద నుండి ఆర్యవైశ్యులు ర్యాలీతో సభా వేదిక వద్దకు తీసుకొని వచ్చారు.







# బీచ్ ఫెస్టివల్‌ను గొప్ప వేడుకలా నిర్వహించాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్రీయ పండుగలా అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై పర్యాటక శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆదివారం హైబ్రిడ్ మోడ్ లో ఆయన వీక్షణ సమావేశం నిర్వహిం చారు.బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు సూర్యలంక బీచ్ ని ఈనెల 25వ తేదీ నాటికి సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26, 27, 28 తేదీలలో సూర్యలంక తీరం వద్ద వేడుకలు జరపాలన్నారు. సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 గంటల వరకు వేడుకలు జయప్రదంగా నిర్వహించాలన్నారు. ఈనెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేడుకల్లో పాల్గొంటారన్నారు. భారీ స్థాయిలో 100 ఫుడ్ కోర్టులు, 350 మరుగుదొడ్లు, పర్యాటకులకు చాలినంత బాతింగ్ షవర్లు, 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర జిల్లాల్లో నుండి ముఖ్యమైన అతిథులు వచ్చే అవకాశం ఉన్నందున అతిథులకు ప్రత్యేకంగా వసతులు కల్పించాలని సూచించారు. వేడుకలకు సంబంధించి తేదీలవారీగా షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సినీ రంగ ప్రముఖులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ మూడు రోజులు తీర ప్రాంతమంతా కోలాహలంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, పర్యాటక కార్పొరేషన్ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ప్రమోద్, ఆర్డీవోలు, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: జగనన్న కాలనీలో మౌళిక వసతులు కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జగనన్న కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహదారులు, విద్యుత్ దీపాలు, స్మశాన వాటిక స్థలము గురుంచి స్థానికులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. రోడ్డు సమస్య గతంలో ఎమ్మెల్యే దృష్టిలో ఉంచామని మైనింగ్ శాఖ ద్వారా త్వరలో నిధులు తెచ్చి రోడ్డు నిర్మాణం చేయిస్తామని చెప్పి ఉన్నారని త్వరలో జగనన్న కాలనీలోని అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు, ప్రణాళికలతో పూజ చేస్తామని అన్నారు.

## మిగులు భోజనం పంపిణీ



గిద్దలూరు, మేజర్ న్యూస్: పట్టణం లోని నరవరోడ్ నంది అపార్ట్మెం ట్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి కుమారుడు పెళ్లి చూపుల కార్యక్రమంలో మిగిలిన భోజనము గిద్దలూరు రైల్వే స్టేషన్ ఆవరణము నందు రోడ్ సైడ్ ఉండే వారికి సాధువులకు రైలు ప్రయా ణికులకు భోజనం అందించినట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు రుచికరమైన భోజనం అందించినందుకు బాటసారులు రైల్వే ప్రయాణికులు అన్నదాతకు అన్నం వడ్డించిన డియస్ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఎలాంటి శు భకార్యాలలో అయిన మిగులు భోజనం ఉంటే ఫోన్ కాల్ చేయాలని మీ అందరివాడు బి యస్ నారాయణరెడ్డి కోరారు 944293 2490ను సంప్రదించాలన్నారు రాత్రి సమయంలో చాలామంది భోజనాలకు దూర ప్రాంతాల నుండి రైలు ప్రయాణం చేసేవారు మన గిద్దలూరు ప్రాంతంలో ఎక్కువగా ఉంటారు రాత్రి 10:00 దాటిన తర్వాత గిద్దలూరులో ఎలాంటి ఆహారం దొరకదు కనుక అలాంటివారు భోజనాలకు ఇబ్బంది పడతారు అలాంటి వారికి మిగులు భోజనం అందించడంలో తృప్తి మిగులు తుంది వేరే ఏ విధంగా సహాయపడిన ఉండదన్నారు మిగులు భోజనం రోడ్ సైడ్ ఉండే వారికి సాధువులకు ఆకలితో ఉన్నవారికి కడుపు నింపడం మహత్తరమైన కార్యక్రమమని బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు.

## ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా షహనాజ్ బేగం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీవోగా షేక్ షహనాజ్ బేగం శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో దారా హనుమంత రావును డిప్యూటేషన్‌పై పుల్లలచెరువు మండలానికి బదిలీ చేశారు. విఠలాపురం, తాళ్లూరు పంచాయతీ కార్యదర్శి షహనాజ్ బేగంకు పూర్తి అదనపు బాధ్యతలతో ఇన్‌చార్జ్ డిప్యూటీ ఎంపీడీవోగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆమె బాధ్యతలు చేపట్టారు.



## బైపాస్‌లో భీభత్సం సృష్టించిన కారు





చీరాల, మేజర్ న్యూస్: మద్యం మత్తులో అతివేగంగా కారు నడు పుతూ రహదారిపై వాహ నాలను ఢీ కొట్టు కుంటూ యువ కులు హల్ చల్ చేసిన సంఘటన బాపట్ల జిల్లా చీరాల బైపాస్ రోడ్‌లో చోటుచేసుకుంది. కొందరు యువకులు రామాపురం బీచ్ నుండి చీరాల టౌన్ కు కారులో వస్తూ మన్నం ఫైడ్ వద్ద స్కూటీని ఢీ కొట్టారు. దీంతో స్కూటీ పై ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి. జనం గుమ్మిగూడడంతో కారును ఆపకుండా అతివేగంగా పోనిస్తూ బైపాస్ రోడ్ లోని హాయ్ రెస్టారెంట్ వద్ద మరో ఆటోను ఢీ కొట్టారు. దీంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం సెలవు కావడంతో ఓ కాలేజీ గ్రౌండ్ లో క్రికెట్ ఆడుకోని తిరిగి ఆటోలో స్వగ్రామం రామనగర్ కు వెళ్ళుతుండగా ఆటో ను కారు డి కొట్టింది.స్కూటి పై ప్రయాణిస్తున్న వ్యక్తి తన నివాస గృహం లక్ష్మి పురంకు మంచినీటి క్యాన్ ను తీసుకొని వెళ్తుండగా కారు డీ కొట్టింది.క్షతగాత్రులను చీరాల ప్రభుత్వ ఆస్పత్రికి పోలీసులు తరలించారు.ఈ ప్రమాదం లో కారు అదుపుతప్పి పక్కన ఉన్నటువంటి కాలువలోకి దూసుకొని వెళ్ళింది.ఘటన స్థలానికి చేరుకున్న రెండో పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు ప్రమాదాలకు కారణమైన యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు అదుపులో కి తీసుకున్న యువకులది చిలకలూరిపేటగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## అన్నదాత సుఖీభవ పథకంతో రైతులలో నూతనోత్సాహం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు బాగా పెరుగుతున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి గోపికృష్ణ తెలిపారు. మండలంలో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న, కంది, మిరప, పొగాకు పంటలు సాగుచేస్తున్న రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యన్ఎస్‌పి పరిధి నుండి నీటిని విడుదల చేయడంతో ప్రస్తుతం అన్ని చోట్ల నీటి లభ్యత సాఫీగా ఉందని తెలిపారు. పంటల విషయం లో ఎరువులు, మందులు, మధ్యవర్తుల సమస్యలు లేకుండా రైతులకు అవసరమైన సలహాలు సకాలంలో అందుతు న్నాయని వివరించారు. మండలంలో మొత్తం 9429 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' పథకంలో నమోదై లబ్ధి పొందారని వ్యవసాయ అధికారి గోపికృష్ణ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండ లంలోని పేర్నమిట్ట గ్రామంలో పీర్లమాన్యం, క్రిస్టియన్ పాలెం, వడ్డీపాలెం, శాంతినగర్‌లలో వైద్య ఖర్చుల నిమిత్తం 27 మంది లబ్ధిదారులకు రూ.13,52,000లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాస్, సెక్రటరీ రావులపల్లి సురేష్, అరికట్ల సుమతి, వాసేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, వివరం గోవింద్, పత్తిపాటి వెంకటేశ్వర్లు, కొల్లా మహేష్, ఎయంసి డైరెక్టర్ తేళ్ళ వరమ్మ, సిరిపురపు చైతన్య, కరిచేటి శ్రీనివాసరావు, దాసరి కోటేశ్వరరావు, తేళ్ళ చిన్న, అట్లూరి బ్రహ్మయ్య, పత్తిపాటి శ్రీనివాసరావు, తిరుపతిస్వామి, మల్లవరపు రామకృష్ణ రెడ్డి, తన్నీరు వెంకట్రావు, కైలా శ్రీనివాసరావు, పెనుబొతు బ్రహ్మయ్య, అనిల్, కల్లూరి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, మాలగా వెంకట్రావు, వాసు, షేక్ అమానుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా వేమూరు నెం 1వ సాగునీటి కాలువ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం బలిజేపల్లి గ్రామ పొలిమేర లోని సర్వేనెంబర్ 12 నందు గల వేమూరు నెంబరు1వ సాగునీటి కాలువ రైతులకు ఉప యోగకరంగా లేక నిరుపయోగంగా తయార యింది. అధికారులు పనికి ఆహార పథకం క్రింద మరమ్మతులు చేసినప్పటికీ,ప్రస్తుతం జున్ను గడ్డి,తుంగ,తూటి కాడ తో పచ్చిక మైదానాన్ని తలపిస్తున్నది.ఈ కాలువ క్రింద రైతులు ఖరీఫ్(వరి)పైరును సాగు చేస్తున్నారు. సాగుదారులంతా కౌలుదారులు అవ్వడంతో, సంబంధిత శాఖ వద్ద వీళ్ళ గోడును వినిపించి నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువ య్యారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా తక్షణమే 1వ నెంబరు కాలువ కు యుద్ధ ప్రాతి పదికన మరమ్మతులు చేపట్టి సాగునీరు లభ్యమ య్యేలా చర్యలు చేపట్టాలని రైతుల కోరుచు న్నారు.ఈ కాలువ పరిస్థితి పై వేమూరు ఇరిగేషన్ ఏఈ కస్తూరి రవిబాబును వివరణ కోరగా,గతంలో ఈ కాలువకు తాత్కాలిక మర మ్మతులు చేపట్టామని,అధిక వర్షాలు కురిచిన నేపథ్యంలో ఈ కాలువలో మొక్కలు ఏపుగా పెరిగా యని,పిచ్చి మొక్కలు చనిపోవటానికి వర్షాలు తగ్గిన వెంటనే మందులను పిచికారి చేసి రైతులకు ఈ కాలువను అందుబాటులోనికి తెస్తామని ఏఈ రవి బాబు తెలిపారు.

## గ్రామస్థాయిలో టిడిపి అభివృద్ధికి కృషి చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా గ్రామ స్థాయిలో టిడిపి అభివృద్ధికి కృషిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు అన్నారు. ఆది వారం సిఎస్ పురంలో మండల టిడిపి నాయకులు కార్య కర్తలు గ్రామటిడిపి అధ్యక్షులు కెఎస్ఎస్ సభ్యుల సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడు తూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని గ్రామాల్లో ప్రజలకు వివరించి గ్రామస్థాయిలో టిడిపిని పటిష్ఠం చేయా లని అదేవిధంగా ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి అధికారం చేపట్టిన సంవత్సరం కాలంలో నూరుశాతం హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ అన్నారు. ఈ సందర్భంగా మండలం లోని అంబవరం పంచాయతీ సర్పంచ్ కొండూరు కొండ య్య, మాజీ సర్పంచ్ గుంటిమడుగు వెంకటరామరాజు అధ్వర్యంలో టిడిపి నాయకులు వెంగయ్య, బొబ్బూరి రమేష్, వెంకటరెడ్డి, వెంకటాద్రిలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెం కటరెడ్డి, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, పట్టణ అధ్యక్షుడు బి.వెంకటాద్రి, సర్పంచులు శ్రీరాం పద్మావతి, కామనబోయిన ఆర్.వెంకటస్వామి, కొండూరు కొండయ్య, ముప్పాళ్లశ్యామల, సిఎస్ పురం ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాయకులు పావలి తిరపతయ్య, దాసరి మల్లికార్జున, జి.వెంకటరామరాజు, కె.వెంకటకొండయ్య, నన్నసాని వరలక్ష్మయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, బోయిన రాయుడు, కుక్క తిరపతయ్య, ఆర్.వి, షేక్ రజ్జాబ్, షేక్ అక్బర్, కె.యే సురత్నం, కాలువ నరసయ్య, మహబూబ్ బాషా, ఆర్.వెం కటేశ్వర్లు, డి.తిరపతయ్య, పలువురు నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.